# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 326 | వరంగల్ | బుధవారం, 07 అక్టోబర్ 2026 | పేజీలు : 02




# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే శ్రీరామరక్ష

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- అభివృద్ధి, సంక్షేమంపై ఆకర్శితులై కాంగ్రెస్‌లోకి వలసలు
- ధర్మగడ్డలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి..

**పాలకుర్తి వాణి, దేవరుప్పల :** ప్రజా పాలన ప్రభుత్వం లో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం సారధ్యంలో పాలకుర్తి నియోజకవర్గం జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ ల నుంచి కాంగ్రెస్ లోకి చేరుతున్నట్లు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పార్టీలో చేరిన వారిని కాంగ్రెస్ కండవ కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం ధర్మగడ్డ తండాలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజాపాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వారు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మూడ చందన దేవేందర్ ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్



నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.అనంతరం తండాలోని వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మూడ చందన దేవేందర్ ఎమ్మెల్యేకు అందజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ధర్మగడ్డ తండాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యుడు భూక్య బికినీ, ముఖ్య నాయకులు భూక్య శ్రీనివాస్, భూక్య సోమ్లా, బానోత్ శ్రీనివాస్, మూడ మహేష్, మూడ మనోజ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల యాదగిరి, పంగ ఐలయ్య, కున్సోత్ లక్ష్మణ్, మూడ జగురామ్, పంగ వెంకన్న, కాసర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సౌమ్యకు రూ.2 లక్షల ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దవంగర మండలం ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన సౌమ్య గారికి అనారోగ్య రీత్యా అత్యవసర చికిత్స నిమిత్తం రూ.2 లక్షల LOC (Letter of Credit) మంజూరు చేయించి, పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర వైద్య చికిత్స కోసం ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం అందక ఎవరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో అవసరమైన సహాయాన్ని అందిస్తున్నామని, సౌమ్య త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.



## పేకాట స్థావరంపై దాడి

- ఏడుగురి అరెస్ట్..
- రూ.3,550 నగదు ,7 సెల్‌ఫోన్లు, 7 బైక్‌లు స్వాధీనం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొడకండ్ల పోలీసులు నిర్వహించిన పెట్రోలింగ్‌లో భాగంగా గ్రామ శివారు ప్రాంతంలో అక్రమంగా పేకాట ఆడుతున్న ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.3,550 నగదు, 7 స్మార్ట్‌ఫోన్లు, 7 మోటార్‌సైకిళ్లు, 104 పేక ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను, స్వాధీనం చేసుకున్న సామగ్రిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.గ్రామాల్లో అక్రమ పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ.చింత రాజు హెచ్చరించారు. ప్రజలు అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉంటే పోలీసులకు అందించాలని సూచించారు.



## అన్నదానం చేసి స్ఫూర్తి చాటిన మిత్రబృందం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** స్నేహం అంటే కేవలం కలిసి తిరగడమే కాదు.. మరణించిన మిత్రుడి జ్ఞాపకాలను సమాజ సేవలో సజీవంగా ఉంచడమేనని నిరూపించారు జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన యువకులు. గ్రామానికి చెందిన ఎదునూరి రాజేష్ సంవత్సరం క్రితం అకాల మరణం చెందారు. ఆయన ప్రథమ సంవత్సర వర్ధంతిని పురస్కరించుకుని, ఆయన తోటి స్నేహితులంతా కలిసి ఒక ఆదర్శవంతమైన కార్యక్రమానికి చేపట్టారు . రాజేష్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. సమాజంలో ఆదరణ కరువైన అనాథ పిల్లల ఆకలి తీర్చాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే మిత్రబృందం అంతా కలిసి 'అమ్మ ఫౌండేషన్' వారి అనాథ పిల్లల ఆశ్రమాన్ని సందర్శించారు. రాజేష్ జ్ఞాపకార్థం అక్కడ ఆశ్రమంలో అనాథ పిల్లలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ ప్రాణమిత్రులు మాచర్ల సునీల్, దుస్సా హరీష్, లోంక శివమణి, పడాల నరేష్, పొన్నం వెంకటేష్, దుస్సా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి వాణి
epaper.palakurthivani.com
2
మన పల్లె.. మన ముచ్చట్లు | బుధవారం, 07 అక్టోబర్ 2026

# దసరా, సద్దుల బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

- ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలి
- మాజీ మంత్రి కొండా సురేఖ




**పాలకుర్తి వాణి, వరంగల్ :** రంగలీల మైదానం, ఉర్సు గుట్ట, కరీమాబాద్, ఉర్సు ప్రాంతంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాలు, రావణ వధ కార్యక్రమం, సద్దుల బతుకమ్మ పండగ ఏర్పాట్లపై మాజీ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. దసరా, సద్దుల బతుకమ్మ పండగలకు పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు, భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని కొండా సురేఖ సూచించారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనే నేపథ్యంలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు, బారికేడింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మరుగుదొడ్లు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. బతుకమ్మ నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో కూడా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అలాగే రావణ వధ కార్యక్రమానికి భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ తీగలు, తాత్కాలిక కనెక్షన్లు, లైటింగ్ వ్యవస్థలను ముందుగానే పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ సత్య శారద గ, పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత , మున్సిపల్ కమిషనర్ టి. వెంకన్న ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, ఉత్సవ కమిటీ సభ్యులు, నాగపురి సంజయ్ ,ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరికీ బీమా అవసరం : సిఐ భరత్ సుమన్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో ఇటీవల కరెంట్ షాక్ తో పొర్ల మల్లయ్య మృతి చెందడంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు పొర్ల మల్లయ్య కుటుంబానికి ఆరు లక్షల 72 వేల చెక్కును సిఐ భరత్ సుమన్ చేతుల మీదుగా అందజేశారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ బీమా తప్పనిసరిగా చేసుకోవాలి, బీమా ఉంటేనే కుటుంబానికి ధీమాగా ఉంటుందని సిఐ అన్నారు, దుబారా ఖర్చులు తగ్గించుకొని ప్రతి ఒక్కరు బీమా చేసుకుంటే, అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు, కుటుంబానికి బీమా భరోసా కల్పిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో, వరంగల్ బ్రాంచ్ మేనేజర్, వినయ్ గౌడ్, శ్రీరామ్ ఏజెంట్ గజ్జి రాజు, సర్పంచ్ చింతకింది అనిత పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక మండల కమిటీ ఎన్నిక

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ గుడిమల్ల రవికుమార్, రాష్ట్ర కన్వీనర్ వోడపెల్లి శ్యామ్ కృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని పంచ గుళ్ళ వద్ద ఉద్యమ కారుల నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక మండల అధ్యక్షులుగా ఎండి నాసర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌర అధ్యక్షులుగా అరూరి సోమయ్య,ఎడవెల్లి దండయ్య ,నారగాని సోమయ్య,ఉపాధ్యక్షులుగా మోకాటి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి గా గన్న కృష్ణమూర్తి, కోశాధికారిగా కేరికె శీను లను ఎన్నుకున్నారు. సభ్యులుగా పోశాల వెంకన్న, లావుడియా రవి, మూల ప్రభాకర్, మాటూరి యాకయ్య, బెల్లీ సోమయ్య, పొన్నం యాకన్న, అంబోజు సోమన్న,బాలగాని రాములు,గాదపాక మహేందర్, కారుపోతుల సోమయ్య,గుగ్గిళ్ళ ఎల్లయ్య, లావుడియా బిచ్చ, కొత్తకొండ వాసు, అనంతోజు సోమయ్య, ఏనుగు అంజిరెడ్డి, బిర్రు సోమన్న, ఆరూరి కొమరయ్య, కంజర్ల మల్లయ్య,వేల్పుల అనిల్, బీరెల్లి నాగయ్య, చీటూరి చంద్రయ్య లను ఎన్నుకున్నారు.



## హలో బీసీ చలో జనగాం

పాలకుర్తి వాణి, వరంగల్ : బీసీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 11న జనగాం జిల్లా కేంద్రంలోని సూర్యాపేట రోడ్ లో ఉన్న కెమిస్ట్స్ భవన్ హాల్ లో BCIF జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు, సదస్సు కు వందలాది మంది తరలి రావాలని కోరుతూ రంగశాయిపేట లో కరపత్రాల ఆవిష్కరణ చేశారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం వ్యవస్థాపకులు చైర్మన్ టీ చిరంజీవులు (రిటైర్డ్ ఐఏఎస్) హాజరవుతున్నారు.
సదస్సు అంశం:

**బీసీల కులగణన ఆవశ్యకత - రాజ్యాధికార సాధన**

ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయకులు డాక్టర్ కె వీరస్వామి, వరంగల్ జిల్లా ఇంచార్జి మండల పరశురాములు, జిల్లా కో ఆర్డినేటర్లు ధర్మపురి రాజగోవిందు, వద్నాల నరేందర్, ఐతం నగేష్, గడ్డం రమేష్, చిట్యాల రమేష్ బాబు, చంద్రయ్యా, కృష్ణ పాల్గొన్నారు.

## 6వ వార్డులో కరెంట్ పోల్ ఏర్పాటు

### ప్రజల సమస్యకు తక్షణ పరిష్కారం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి గ్రామపంచాయతీ 6వ వార్డులో ప్రజల విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. వార్డు ప్రజల అవసరాన్ని గుర్తించి కరెంట్ పోల్ ఏర్పాటు చేసే విషయంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఏఈ రణధీర్ , లైన్మెన్ రామకృష్ణ, 6వ వార్డు సభ్యులు కామారపు సునీల్, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆకుల నాగరాజు కలిసి సమస్యను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ సౌకర్యం మెరుగుపడేలా చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా సమస్య ఏదైనా తమ దృష్టికి వస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని నాయకులు తెలిపారు. "ప్రజల అవసరమే ప్రాధాన్యం - ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం" అనే విధంగా ముందుకు సాగుతూ 6వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.



## అన్న పూర్ణ రైస్ మిల్లు కు సీల్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** రైస్ మిల్లు ల్లో అక్రమాలు జరిగితే.. మిల్లర్ ల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడమే గాక,మిల్లు ను మిల్లర్ కు చెందిన ఆస్తులను రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం ప్రభుత్వం స్వాధీనం చేసుకునేలా ఆదేశాలు ఉన్నాయని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. మంగళ వారం నాడు ఆయన పాలకుర్తి లో మాట్లాడుతూ.. వావిలాల లో అన్నపూర్ణ రైస్ మిల్లు లో అక్రమాలు వెలుగు చూసిన నేపథ్యం లో.. మిల్లులో ఉన్న నిల్వల ను స్వాధీనం చేసుకోవడానికి 6 ఏ కేసు నమోదు చేసి,మిల్లు ను సీజ్ చేసినట్టు రఘునందన్ వివరించారు.మిల్లు పై తదుపరి చర్యల కోసం కలెక్టర్ కు నివేదిక సమర్పించనున్నట్టు డి టి మాచన రఘునందన్ తెలిపారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341